V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

ఆదివారం

09-02-2025

సంపుటి : 01 | సంచిక : 278 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




డా॥ కాచం సత్యనారాయణ
CMD

## ఢిల్లీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాం

- ఇక్కడి ప్రజలకు ఆప్‌నుంచి విముక్తి లభించింది
- ఇది సామాన్య విజయం కాదు
- వికసిత్ రాజధానిగా మార్చే అవకాశం మాకు ఇచ్చారు
- డబుల్ ఇంజిన్ సర్కారుపై ఇక్కడి ప్రజలు నమ్మకం ఉంచారు
- ఢిల్లీ మామూలు నగరం కాదు.. మినీ భారత్
- ఇక్కడ గెలిచామంటే దేశమంతా బీజేపీని దీవించినట్లే
- ప్రధాని నరేంద్రమోడీ

9

## ఇంకా కొట్లాడుకోండి

- ఇంకా దారుణ ఫలితాలు చూస్తారు
- ఢిల్లీ ఫలితాలపై స్పందిస్తూ.. ఆప్, కాంగ్రెస్‌లపై విరుచుకుపడిన ఒమర్ అబ్దుల్లా



2

“

జనశక్తి సర్వోన్నతం.. అభివృద్ధి, సుసంపన్న పాలన గెలిచింది. ఢిల్లీలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు, ఇక్కడి ప్రజల జీవన విధానంలో ఎలాంటి లోటు లేకుండా పనిచేస్తాం.. ఇది మా హామీ.. ఢిల్లీలోని నా అన్నదమ్ములూ, అక్కచెల్లమ్మలకు చారిత్రక విజయం అందించినందుకు నా వందనం.. అభినందనలు అంటూ పీఎం మోడీ ట్విట్టర్ వేదికగా ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.



సామాన్యుడు అసామాన్యుడిగా ఎదిగినా.. ప్రజాస్వామ్యానికి తలవంచాల్సిందే.. ఎంతవారు కానీ ప్రజావ్యతిరేక వ్యక్తమైతే.. అధికారానికి దూరమేనని ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో రుజువైంది. పుష్కరకాలంగా ఢిల్లీగద్దెనెక్కి కూర్చున్నమఫ్లర్‌వాలా కేజ్రీవాల్ అటు కాంగ్రెస్‌కు ఇటు బీజేపీకి కొరకరాని కొయ్యగా మారారు. 12ఏళ్ల అధికారాన్ని చాయ్‌వాలా మోడీ మట్టికరిపించారు. ఈజన్మలో కాదు..కదా వచ్చే జన్మలో కూడా ఢిల్లీ పీఠంనుంచి ఆప్‌ను దించే దమ్ముందా మోడీ అంటూ ఢీంకరించిన ఆప్ అధినేతకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది కమలం.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటింది. 48 సీట్లలో విజయదుందుభి మోగించి.. 27 ఏళ్ల తర్వాత అధికార పగ్గాలు స్వీకరించేందుకు సిద్ధమైంది.

2020లో 62 స్థానాల్లో గెలుపొందిన ఆమ్ ఆద్మీ పార్టీ ఈసారి ఏకంగా 40 సీట్లు కోల్పోయి 22కే పరిమితమైంది. గత ఎన్నికలతో పోలిస్తే ఓట్ల వాటాలోనూ దాదాపు 10 శాతం కోల్పోయింది. మళ్లీ పుంజుకున్న కాషాయ పార్టీ ఓట్ల వాటాలోనూ ఏడు శాతం పెంచుకుంది. ఈ ఎన్నికల్లో ఒక్కచోటా గెలుపొందని కాంగ్రెస్ ఓట్ షేరింగ్ సైతం రెండు శాతం మెరుగుపడింది.

# కేజ్రీవాల్‌ను మట్టికరిపించిన చాయ్‌వాలా

## బిజెపికి పట్టం కట్టిన ఢిల్లీ ఓటరు

- కమలదళం హోరులో కొట్టుకుపోయిన ఆమ్ ఆద్మీ పార్టీ
- బీజేపీ మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 48 స్థానాల్లో విజయం
- 22 స్థానాలకు పరిమితమైన ఆప్
- ఏమాత్రం ప్రభావం చూపని కాంగ్రెస్
- కేజ్రీవాల్, ఆతిశీ, సిసోడియా ఓటమి

**ఢిల్లీ:**

ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ఓటర్లు బీజేపీకి పట్టం కట్టారు. ఘన విజయాన్ని అందించారు. కమలదళం హోరులో.. గత మూడు పర్యాయాలు (2013లో హంగ్ ఏర్పడగా కాంగ్రెస్ మద్దతుతో ఆప్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది) అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కొట్టుకుపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ మ్యాజిక్ ఫిగర్ (36)ను దాటి 48 స్థానాల్లో విజయం సాధించింది.వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ మిగతా2లో...

## ఢిల్లీలో కమల వికాసంపై డా.కాచం విశ్లేషణ..

నార్త్‌గేట్‌లో బీజేపీకి తిరుగులేదు. కానీ ఢిల్లీ తప్ప...అన్నట్టుగా 27ఏళ్లుగా ఢిల్లీ ప్రజానీకం బీజేపీని అధికార పీఠానికి దూరం పెడుతూ వచ్చారు. కానీ ఈసారి హస్తనపై పాగావేయాలని పంతం పట్టారు..కమలనాథులు.. సరికొత్త వ్యూహాలతో ఆప్‌ను అదను చూసి దెబ్బకొట్టారు. ఢిల్లీ నడిబొడ్డున సగర్వంగా కమలం జెండా పాతింది మోడీ-షా ద్వయం.. 48 సీట్లలో విజయదుందుభి మోగించి.. 27 ఏళ్ల తర్వాత అధికార పీఠమెక్కేందుకు సిద్ధమైంది. ఈనేపథ్యంలో ఢిల్లీలో కమల నాథులు విజయం సాధించడంలో బీజేపీ వ్యూహాలు, వారికి అనుకూలించిన అంశాలు, ప్రతిపక్షాల వైఫల్యాలపై .. వీ3 న్యూస్ ఛానల్, విశ్వంభర దినప్రతికల సీఎండీ డా.కాచం సత్యనారాయణ విశ్లేషణ..

- సుదీర్ఘ కాలం పాటు దేశ రాజధానిలో అధికారం లేకుండా ఉన్న బీజేపీ ఈ సారి ఎలాగైనా గెలవాల్సిందేనని పక్కా ప్రణాళిక రూపొందించుకుంది. ఏ ఒక్క అవకాశాన్నీ వదులు కోలేదు. అభ్యర్థుల ఎంపిక దగ్గర నుంచి ప్రచార వ్యూహాల వరకు బీజేపీ అధిష్ఠానం పక్కాగా పర్యవేక్షించింది. కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్ సాహిబ్ సింగ్ అభ్యర్థిత్వం కూడా బీజేపీ ఆచితూచి ప్రకటించింది.
- పాతికేళ్లకు పైగా ఢిల్లీ గద్దెకు దూరంగా ఉన్న బీజేపీ ఎన్నికల్లో పోల్ మేనేజ్మెంట్ ను పటిష్టంగా నిర్వహించింది. మైక్రోలెవల్లో ఇంటింటికీ పార్టీ కార్యకర్తలు వెళ్లేలా ప్రణాళికలు రూపొందించి ప్రచారం చేయడంతో బీజేపీకి కలిసి వచ్చింది.
- లోక్ సభ ఎన్నికలు ముగిసిన వెంటనే అసెంబ్లీ ఎన్నికల లక్ష్యంగా ఢిల్లీ లోని పలు కాలనీల్లో, మురికివాడ ప్రాంతాల్లో పర్యటిస్తూ వేలాదిగా చిన్న చిన్న సమావేశాలను నిర్వహించింది.
- కమలనాథులు కేజ్రీవాల్ పాలనా వైఫల్యాలను ఎండగట్టడం, స్థానిక సమస్యల పరిష్కారం, ఉచిత' వ్యూహాలు ఒక్క ఛాన్స్ అంటూ ముమ్మరంగా ప్రచారం కొనసాగించారు
- ఢిల్లీ లిక్కర్ స్కామ్, గాలి కాలుష్యం, వరదలు, యమునా నది కాలుష్యం అంశాలపై ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేసింది. అవినీతి వ్యతిరేక పునాదులపై నిర్మితమైన ఆప్‌పై అవినీతి ఆరోపణలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో బీజేపీ పెద్దల వ్యూహాలు ఫలించాయి.
- తాము అమలు చేస్తున్న ఉచిత పథకాలే ప్రధాన అస్త్రంగా ఆప్ ఎన్నికల బరిలోకి దిగింది. మిగతా సమస్యలపై తూతూమంత్రంగానే హామీలు గుప్పించింది. అయితే గతే రెండు పర్యాయాలుగా ఉన్న ప్రభుత్వం వ్యతిరేకతకు తోడు బీజేపీ కూడా ఈ ఎన్నికల్లో ఆప్‌నకు పోటీగా ఉచితాలు ప్రకటించింది. ఇది వరకే అమలులో ఉన్న పథకాలను తొలగించమని, అభివృద్ధి మంత్రాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది.
- బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు సంస్థగతంగా పక్క ప్రణాళిక రూపొందించుకుంది బీజేపీ. అగ్రనేతలను ఇంఛార్జులుగా నియమించింది. ఢిల్లీ ప్రజలు క్షేత్ర స్థాయిలో అనుభవిస్తున్న సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసింది. స్థానిక సంక్షేమ సంఘాల స్థాయిల్లో వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా సమస్యలకు ప్రజలకు అవగాహన కల్పించింది.
- తమకు ఓటు వేస్తారనుకున్న ఏ ఒక్క ఓటరు మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకుంది. సొంతూర్లకు వెళ్లినవారిని ఫోన్లు చేసి మరీ రప్పించే ప్రయత్నం చేసింది బీజేపీ. దీనికి తోడు ఎప్పటిలాగే ఈ ఎన్నికల్లో కూడా నరేంద్ర మోడీ హవా బీజేపీకి అనుకూలించింది.
- మధ్యతరగతి ప్రజలపై బీజేపీ ప్రధానంగా దృష్టిసారించింది. ఆఖరి నిమిషంలో- వారికి ఉపశమనం కలిగించేలా రూ.12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు ఇవ్వడం కూడా బీజేపీకి ప్లస్ అయింది.
- కాలుష్యంతో పాటు ఢిల్లీ ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టిన సమస్యలు రోడ్లు, సీవరేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం. ఈ పరిస్థితికి ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ అడ్డుపడడమే కారణం అని ఆప్ ఆరోపించింది. అయితే, రాష్ట్రం, కేంద్రంలో బీజేపీ ఉంటే పనులు సులువుగా జరుగుతాయనే భావన ఢిల్లీ ప్రజల్లో కలగడం బీజేపీకి అనుకూలించింది. ఇలాంటి సమస్యలను ఆప్ నుంచి బయటకు వచ్చి స్వాతీ మల్లివాల్ వంటి వారు కూడా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. ఆప్ పాలనలో అధ్వానంగా ఉన్న రోడ్ల పరిస్థితిపై ప్రభుత్వాన్ని ఎండగట్టారు.
- ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీలో పెద్దఎత్తున పరివర్తన్ ర్యాలీలు చేపట్టి 'ఆప్ దా నహీ సహేంగే, బదల్ కర్ రహేంగే అంటూ సాగిన ప్రసంగాలు ఓటర్లపై ప్రభావం చూపాయి. ఆప్ ప్రభుత్వంపై వచ్చిన లిక్కర్ స్కాం, ఆప్ ఛీఫ్ కేజ్రీవాల్ జైలుకెళ్లడంతో పాటు శీష్ మహల్ అవినీతి అంశాన్ని కూడా బీజేపీ అస్త్రాలుగా చేసుకోవడంతో బీజేపీకి లాభించింది.
- ప్రజాకర్షణ పథకాలతో ఆప్‌కు పేద మధ్య తరగతి వర్గాల్లో ప్రజాదరణ ఉన్నా స్థానిక సమస్యలు ఆ పార్టీకి నష్టం చేకూర్చాయి. తాగు నీటి కొరత, పాడైన రహదారులు, ప్రజా రవాణాలో పలు సమస్యలతో పాటు ఆప్ సిట్టింగ్ ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకత బీజేపీకి ప్లస్ పాయింట్లయ్యాయి. నియోజకవర్గాల వారీగా విఫలమైన ఆప్ ఎమ్మెల్యేలపై 'చార్జ్ షీట్లు' విడుదల చేస్తూ బీజేపీ ప్రచారం చేయడంతో సిట్టింగ్ ఎమ్మెల్యేలపై వ్యతిరేకత రెట్టింపయింది.
- కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాజకీయ ఒత్తిడితో కేసులు బనాయించి ఆప్ నేతలను వేధిస్తోందని ఆప్ పెద్ద ఎత్తున ప్రచారం చేసి సానుభూతి పొందే ప్రయత్నం చేసినా ఆశిం చిన మేరకు వర్కవుట్ కాలేదు. మూడు సార్లు సీఎంగా బాధ్యతలు నిర్వహించిన కేజ్రీవాల్ కు ప్రజాదరణ ఉన్నా పార్టీలో ఇతర నేతలు ఆ స్థాయిలో లేకపోవడం కూడా ఆప్‌కు నష్టం చేకూర్చింది. చివరకు కేజ్రీవాల్ కూడా ఓడిపోయే పరిస్థితికొచ్చింది.
- ఇండియా' గ్రూపులో ఆప్, కాంగ్రెస్ పార్టీలు భాగస్వాములైనప్పటికీ, అసెంబ్లీ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేయడంతో ఆప్ కు నష్టం కలిగింది. ఆప్ కు వెనుదన్నుగా నిలుస్తున్న ముస్లిం, దళిత ఓట్లను కాంగ్రెస్ చీల్చడంతో ఆప్ ఓటమి ఖాయమైంది.
- ఇక మహిళల ఓట్లను దక్కించుకునేందుకు అన్ని పార్టీలు వరాల జల్లు కురిపించాయి. ఢిల్లీలో 71 లక్షల మహిళా మంది ఓటర్లు ఉన్నారు. మహిళా సమృద్ధి యోజన కింద ఢిల్లీలోన మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయాన్ని అందిస్తామని కమలం హామీ ఇచ్చింది. అంతేకాకుండా గర్భిణీలకు రూ.21వేల ఆర్థిక సాయం ప్రకటించింది. ఇదే తరహా హామీలు ఇతర పార్టీలుఇచ్చినా ప్రజలు బీజేపీవైపే మొగ్గుచూపారు.
- ఇక కాంగ్రెస్-ఆప్ విడివిడిగా పోటీ చేయడం కూడా బీజేపీకి లాభించింది. ఇండియా కూటమిలో భాగస్వాములైన ఆప్-కాంగ్రెస్ హర్యానా ఎన్నికల నుంచి విడివిడిగా పోటీ చేస్తూ వచ్చాయి. ఢిల్లీ ఎన్నికలలోనూ అదే ఫార్ములాతో ముందుకు వెళ్లాయి. కొట్టుకున్నాయి. పరస్పరం దూషించుకున్నాయి. రెండు పార్టీలు 70స్థానాల్లో పోటీ చేశాయి.వీటితోపాటు బీఎస్పీ, లెఫ్ట్, ఏఐఎంఐఎం, ఆజాద్ సమాజ్‌పార్టీ, ఎన్‌సీపీ కూడా ఎన్నికల్లో తలపడటం కూడా ఆప్‌కు తీవ్ర నష్టం కలిగించాయి.


# ఓడినా ప్రజల వెంటే ఉంటాం

- ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చాం..
- పదేళ్లలో ఢిల్లీ ప్రజల కోసం ఎంతో చేశాం
- ఢిల్లీ ప్రజల తీర్పును శిరసావహిస్తాం
- నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తాం: కేజ్రీవాల్

**ఢిల్లీ:** ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చామని.. ఎన్నికల్లో ఓడినా ప్రజల వెంటే ఉంటామని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ ప్రజల తీర్పును శిరసావహిస్తామన్నారు. పదేళ్లలో ఢిల్లీ ప్రజల కోసం ఎంతో చేశామని చెప్పారు. విద్య, వైద్య మౌలిక సదుపాయాల కోసం ఎంతో కృషి చేసినట్లు వెల్లడించారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను బీజేపీ అమలు చేయాలన్నారు. గెలిచిన బీజేపీ నేతలకు ఈ సందర్భంగా కేజ్రీవాల్ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో గట్టిగా పోరాడిన ఆప్ నేతలు, కార్యకర్తలకూ కేజ్రీవాల్ ధన్యవాదాలు తెలిపారు. తమ పార్టీ అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదని..ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో తాము ఆప్‌ను స్థాపించామని కేజ్రీవాల్ అన్నారు. నిరంతరం ప్రజల అభివృద్ధి, హక్కుల కోసం పోరాడామని వెల్లడించారు. తమ ప్రభుత్వం దిల్లీ ప్రజలకు ఉచిత విద్య, మిగతా2లో...



## కులగణన ద్వారా సామాజిక న్యాయం



- బీసీ సంఘాల సూచనలపై సీఎంతో చర్చిస్తాం
- రాజకీయ లబ్ధికోసమే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కులగణన చేయలేదు
- సామాజిక న్యాయం కోసం పారదర్శకంగా పనిచేస్తోన్న మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు: మంత్రి పొన్నం ప్రభాకర్

2

## కొత్త ఫ్లైఓవర్లపై మరింత లోతుగా అధ్యయనం చేయాలి

- మీరాలం చెరువుపై బ్రిడ్జి నిర్మాణానికి 90 రోజుల్లో డీపీఆర్ తయారు చేసి..
- 30 నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు




**విశ్వంభర, హైదరాబాద్:** నగరంలో నిర్మిస్తున్న కొత్త ఫ్లైఓవర్లపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మీరాలం చెరువుపై బ్రిడ్జి నిర్మాణానికి 90 రోజుల్లో డీపీఆర్ తయారు చేసి.. 30 నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. మిగతా2లో...

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

## అంతేగా!



2

## 'మద్యం పాలసీ, కుంభకోణాలు, నాయకత్వ లోపం'

ఆప్ ఓటమిపై అన్నా హజారే విమర్శ

## అలాంటి ఉత్తర్వులే ఇవ్వలేదు

- 'మీ సేవ'లో రేషన్ కార్డు దరఖాస్తులు స్వీకరణపై క్లారిటీ ఇచ్చిన పౌరసరఫరాలశాఖ




2



## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 87 | ₹ 109 |
| **స్కిన్** | **స్కిన్ లెస్** |
| ₹ 158 | ₹ 180 |